# బీఆర్ఎస్ గెలుపు కోసం సమిష్టి కృషి

- జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి


మాట్లాడుతున్న లక్ష్మారెడ్డి

జడ్చర్లటౌన్, మే1: పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలందరూ సమిష్టిగా కృషి చేయాలని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి అన్నారు. జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని ముఖ్య నాయకులతో బుధవారం మయూరి నర్సరీ వద్ద నున్న క్యాంప్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డి గెలుపు కోసం చేపట్టాల్సిన ప్రచారంపై నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దోరేపల్లి లక్ష్మి, బీఆర్ఎస్ నాయకులు, కౌన్సిలర్లు, వార్డు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీ సంక్షేమానికి కేసీఆర్ ప్రభుత్వం పెద్దపీట

- మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి


మాట్లాడుతున్న చిట్టెం రామ్మోహన్ రెడ్డి

బురానిగడ్డ, మైనార్టీ కాలనీలో మైనారిటీ నాయకుల వద్ద మాజీ ఎమ్మెల్యే చిట్టెం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎన్నికల ప్రచారం చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని మరోసారి గెలిపించుకోవాలని చెప్పారు. కురువ యాదవుల కు లదైవం బీరప్ప బండారు మహోత్సవంలో చిట్టెం ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మక్తల్ నియోజకవర్గ పార్లమెంట్ ఎన్నికల ఇన్‌చార్జి ఎండీ సలీం, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు శ్రీనివాస్ గుప్తా, కౌన్సిలర్లు మొగలప్ప, రాములు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మక్తల్ టౌన్, మే 1: రాష్ట్రంలో మైనార్టీ సంక్షేమానికి కేసీఆర్ ప్రభుత్వ హయాంలోనే పెద్దపీట వేశారని, మైనార్టీ అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం దోహదపడిందని మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ పాలమూరు ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డికి మద్దతుగా బుధవారం రాత్రి మక్తల్ పట్టణంలోని

# కార్మికుల పోరాట ఫలితం మేడే

కార్మికుల పోరాట ఫలితం మేడే అని పలువురు వక్తలు పేర్కొన్నారు. మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాలో మేడే వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం, సీఐటీయూ, సీపీఐ ఎంఎల్ (మాస్ లైన్) పార్టీ, ఐఎఫ్‌టీయూ తదితర కార్మిక సంఘాల నాయకులు ఎర్రజెండాను ఎగురవేశారు. మహబూబ్‌నగర్‌లోని బీఆర్ఎస్ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి నాయకులు పాల్గొన్నారు.


మహబూబ్‌నగర్‌లోని బీఆర్ఎస్ కార్యాలయంలో మేడే వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎంపీ మన్నె


నారాయణపేట : మాట్లాడుతున్న బాలరాం


మక్తల్ : మున్సిపల్ కార్యాలయం వద్ద..


జడ్చర్లలో జెండా ఎగురవేసిన సీఐటీయూ నాయకులు

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

నారాయణపేట, మే 1: యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్పీ యోగేశ్ గౌతమ్ అన్నారు. బుధవారం పట్టణంలోని ఎస్పీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో గంజాయి, కల్తీ కల్లు వినియోగం వలన జరిగే అనర్థాలపై రూపొందించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గంజాయి, కల్తీకల్లు విక్రయాలకు పాల్పడితే ఫిర్యాదు చేయాల్సిన టోల్‌ఫ్రీ నెంబర్ 8712671111 గల పోస్టర్లను రూపొందించామన్నారు.

**జిల్లాలో 30, 30ఎ పోలీస్ యాక్టు అమలు..**

జిల్లాలో శాంతిభద్రతలను దృష్టిలో ఉంచుకొని మే 31 వరకు నెల రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా 30, 30ఎ పోలీస్ యాక్టు అమలులో ఉంటుందని ఎస్పీ యోగేశ్ గౌతమ్ బుధవారం ప్రకటనలో తెలిపారు.

## ఉత్తమ ర్యాంకులు సాధించాలి

పాలమూరు, మే1: మహబూబ్‌నగర్ కస్తుర్బాగాంధీ బాలిక విద్యాలయంలో బుధవారం ఎంసెట్ కోచింగ్ ముగింపు కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కోచింగ్ నిర్వహణకు కృషి చేసిన అర్బన్ కేజీబీవీ ప్రత్యేక అధికారి శంకరమ్మ, పీజీ సీఆర్టీలను, ట్యూటర్స్‌ను ప్రత్యేకంగా అభినందించారు.

## సద్వినియోగం చేసుకోవాలి

మక్తల్ టౌన్, మే 1: వేసవి సెలవుల్లో విద్యార్థుల సమయం వృధా కాకుండా నారాయణపేట జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో డీవైఎస్‌వో వెంకటేశ్‌శెట్టి మక్తల్ మండలం కర్ణి జెడ్పీహెచ్ఎస్ మైదానంలో బుధవారం ఉచిత ఖోఖో శిక్షణ క్రీడా శిబిరాన్ని ప్రారంభించారు.

## సైబర్‌క్రైంపై జాగ్రత్తగా ఉండాలి

పాలమూరు, మే 1: జయప్రకాశ్ నారాయణ ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు సైబర్ క్రైంపై అవగాహన కల్పించారు. ముఖ్యఅతిథిగా డీఎస్పీ వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడారు.

## ప్రభుత్వ స్థలాలను కాపాడండి

జడ్చర్ల టౌన్, మే1: మున్సిపాలిటీ పరిధిలోని వెంకటాద్రి, బాలాజీ వెంచర్స్‌లో మున్సిపల్‌కు కేటాయించిన పదిశాతం స్థలాలను కాపాడాలని కోరుతూ బీఆర్ఎస్ కౌన్సిలర్ బుక్క మహేశ్ బుధవారం జడ్చర్ల మున్సిపల్ కమిషనర్ రాజయ్య కు ఫిర్యాదు చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని వెంకటాద్రి, బాలాజీ వెంచర్లలో కేటాయించిన 10శాతం స్థలాల చుట్టూ పెన్సింగ్ ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే పట్టణంలోని వివిధ వెంచర్లలో కేటాయించిన మున్సిపల్ స్థలాలను గు ర్తించి రక్షించాలని కోరారు. వెంకటాద్రి, బాలజీ వెంచర్లలో 10శాతం స్థలాలపై కన్నేసిన కొందరు రియల్టర్లు ఫెన్సింగ్‌ను తొలగించి అమ్మేందుకు యత్నిస్తున్నారన్నారు.

## బీజేపీకి గుణపాఠం చెప్పాలి

మరికల్, మే 1: పేదలను దోచి, పెద్దలకు పెడుతున్న బీజేపీ మోదీ సర్కారుకు ప్రజలు గుణపాఠం చెప్పాలని రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత అన్నారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరులతో ఆమె మాట్లాడారు. వజ్రాలు, బంగారు వ్యాపారాలపై కేవలం 2శాతం జీఎస్టీ వేసి నిత్యావసర సరుకులపై 28శాతం జీఎస్టీ విధించారని విమర్శించారు.

## కాంగ్రెస్ ప్రచారంలో అపశృతి

- డోలు వాయిస్తూ కుప్పకూలిన వ్యక్తి


చిన్న సాయిలు (ఫైల్)

మూసాపేట, మే 1 : పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ప్రచారంలో అపశృతి చోటు చేసుకున్నది. డోలు వాయిస్తున్న వ్యక్తి కుప్పకూలి పడిపోయి మృతి చెందిన ఘటన మూసాపేట మండలంలోని వేములలో చోటు చేసుకున్నది. స్థానికుల కథనం మేరకు .. ప్ర చారంలో భాగంగా దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి వేములకు వస్తున్నారని ఉదయం 8 గంటల నుంచి మహిళలు బొడ్డెమ్మలు వేస్తుండగా గ్రామానికి చెందిన ఆర్కబియ్యం బోయపల్లి చిన్న సాయిలు (58) డోలు వాయిస్తూ ఆడిపాడాడు. ఏకధాటిగా రెండుగంటల పాటు ఆడిన సాయిలు.. నీళ్లు తాగి వెళ్లి మళ్లీ డ్యాన్స్ చేస్తుండగానే కుప్పకూలి పడిపోయాడు. గమనించిన స్థానికులు ఆర్ఎంపీ డాక్టర్ వద్దకు తీసుకెళ్లారు. పల్స్ పూర్తిగా పడిపోయిందని, వెంటనే దవాఖానకు తీసుకెళ్లాలని వైద్యుడు సూచించగా.. ఎమ్మెల్యే వాహనంలో జానంపేట పీహెచ్‌సీకి తరలించారు. వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు.

## నగదు స్వాధీనం

నారాయణపేట/కృష్ణ, మే 1: జిలాల్‌పూర్ చెక్‌పోస్టు వద్ద బుధవారం పోలీసులు, ఎస్ఎస్‌టీం కన్యాకుమారి వాహనాల తనిఖీ చేపట్టారు. కర్నాటకకు చెందిన వ్యాపారి శంకరప్ప ఎలాంటి ఆధారాలు లేని 390 చీరలు, రూ.64,200 నగదును తరలిస్తుండగా, వాటిని స్వాధీనం చేసుకొని గ్రీవెన్ కమిటీకి అప్పగించినట్లు ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు. సరాఫ్‌బజార్‌లో గౌరప్ప అనే వ్యక్తి వద్ద 15.6లీటర్ల లిక్కర్, కోటకొండలో దస్తప్ప అనే వ్యక్తి వద్ద 46.800 లీటర్ల మద్యం, అలాగే కృష్ణ మండలంలోని కృష్ణాబ్రిడ్జి వద్ద పోలీసు, కేంద్ర సాయుధ బలగాలు కర్ణాటక నుంచి వస్తున్న పీఎన్ మురగన్ వాహనంలో రూ.లక్ష, బొక్కరెడ్డిపల్లికి చెందిన వ్యక్తి వద్ద రూ.68వేలు, చేగుంట చెక్‌పోస్ట్ వద్ద యాద్గిరికి చెందిన వ్యక్తి నుంచి రూ.83వేలు గుర్తించారు. సరైన పత్రాలు లేకపోవడంతో వాటిని గ్రీవెన్స్ కమిటీకి అప్పగించినట్లు కృష్ణ ఎస్సై ఎండీ నవీద్ తెలిపారు.

## సిలిండర్ పేలి ఇద్దరికి గాయాలు

మరికల్, మే 1: స్థానిక ఇందిరాగాంధీ చౌరస్తాలో దుబాయ్ శ్రీనివాస్ కూల్‌డ్రింక్ షాపులోని సిలిండర్ బుధవారం ఆకస్మికంగా పేలడంతో పక్కనే ఉన్న మరికల్‌కు చెందిన సీమ పెంటన్న, నారాయణ పేట మండలం కోటకొండకు చెందిన గోపాల్ గాయపడ్డారు. వీరిని మహబుబ్‌నగర్ దవాఖానకు తరలించినట్లు ఎస్సై మురళి తెలిపారు.

## వివాహిత ఆత్మహత్య

మహబూబ్‌నగర్ మెట్టుగడ్డ, మే 1: పట్టణంలోని రామయ్యబౌళికి చెందిన ఇదులా సంగీత(40) తన భర్తతో కలసి నివాసం ఉంటోంది. నాలుగు నెలల కిందట చిన్న కుమారుడు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడి మృతిచెందడంతో, మనస్తాపానికి గురై బుధవారం ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో తన గదిలో ఫ్యాన్‌కు చున్నీతో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని సీఐ తెలిపారు.

**Form C-1**

**(For Candidate publish in Newspapers, TV.)**

Declaration about criminal cases.

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil ) No. 536 of 2011 (Public interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate: **Dr.PRAVEEN KUMAR REPALLE SIVA, Son of Late B.R.SAVARANNA aged 57 Years, resident of H.No.1-61, Santhosh Nagar, Aalampur, Jogulamba Gadwal District, Telangana- 509152**

Name of political party : **BHARAT RASHTRA SAMITHI (BRS)**

(Independent candidates should write " Independent" here)

Name of election : **General Elections to House of People - 2024.**

Name of Constituency :**12-NAGARKURNOOL (SC) Parliamentary Constituency, TELAGNANA**

I, **Dr.PRAVEEN KUMAR REPALLE SIVA** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

| Sl No. | Name of Court | Case No. and Dated | Status of Case(s) | Section (s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1) | Not Applicable | FIR No.90/2023, Bejjur Police Station, Kumarambheem Asifabad District | Case is under investi-gation. | U/s.188 of IPC. It is alleged that, conducted public meeting at munjampally village and violated model code of conduct. |
| 2) | Not Applicable | FIR No.221/2023, KagaznagarTown Police Station, Kumarambheem Asifabad District. | Case is under investi-gation. | U/s.188 of IPC r/w 7 RIA. It is alleged that entered into Mehraj Mosque and conducted meeting and violation of model code of conduct. |
| 3) | Not Applicable | FIR No.234/2023, KagaznagarTown Police Station, Kumarambheem Asifabad District. | Case is under investi-gation. | U/s.395, 307, 427, 171-F, r/w 34 of IPC. It is alleged that, stopped vehicle of the complainant and damaged vehicle, snatched 25,000/- and attempted to kill. |
| 4) | Not Applicable | FIR No.348/2023, Suryapet TN Police Station, Suryapet District. | Case is under investi-gation. | U/s.143, 341, 188, r/w 149 of IPC. It is alleged that, being a member of an unlawful assem-bly,conducted rally with BSP party flags beyond the permitted route. |
| 5) | Not Applicable | FIR No.144/2021, Karimnagar III Town Police Station, Karimnagar District. | Case is under investi-gation. | U/s.153-A, 295-A, 298, r/w 34 of IPC. It is alleged that promoting enmity between different groups on ground of religion, race, place of birth, residence, language etc., and doing acts prejudicial to main-tenance of harmony. |

(B) Details about cases of conviction for criminal offences

| Sl No. | Name of Court & date(s) of order(s) | Description of offences(s) & punishment imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| 1 | -Not Applicable- | -Not Applicable- | -Not Applicable- |
| 2 | -Not Applicable- | -Not Applicable- | -Not Applicable- |
| 3 | -Not Applicable- | -Not Applicable- | -Not Applicable- |

Sd/-
**Dr.PRAVEEN KUMAR REPALLE SIVA**

## ఎంపీ అభ్యర్థుల ఖర్చుల తనిఖీ

మహబూబ్‌నగర్ అర్బన్, మే 1 : పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థుల ఖర్చు వివరాలను మొదటి విడతలో భాగంగా ఎన్నికల వ్యయ పరిశీలకుడు వరుణ్ రంగస్వామి తనిఖీ చేశారు. బుధవారం కలెక్టరేట్ భవనంలో ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థుల వ్యయ ఏజెంట్లు, బ్యాంక్ అకౌంట్ పాస్‌పుస్తకం, బ్యాంక్ స్టేట్‌మెంట్, వ్యయ చెల్లింపులు, ఓచర్లు, సంబంధిత ఏబీసీ వ్యయ రిజిస్టర్లను పరిశీలించారు. చెక్‌పోస్టుల్లో తనిఖీలు పక్కగా చేపట్టాలన్నారు.

## దరఖాస్తుల ఆహ్వానం

నారాయణపేట, మే 1: 2023 జాతీయ చేనేత అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా చేనేత వృత్తిలో నైపుణ్యం ఉన్న చేనేత కార్మికులచే సంత్ కబీర్ అవార్డులు, జాతీయ చేనేత అవార్డుల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులు బాబు బుధవారం ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల చేనేత కార్మికులు వీవింగ్ అండ్ డిజైనింగ్ కేటగిరీ కింద www.handloom.nic.in వెబ్‌సైట్‌లో ఈనెల 20లోపు దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తులను హైదరాబాద్‌లోని నాంపల్లిలోని చేనేత సేవా కేంద్ర కార్యాలయంలో సమర్పించాలని పేర్కొన్నారు.

## సంత్‌కబీర్ అవార్డుకు దరఖాస్తు చేసుకోవాలి

మహబూబ్‌నగర్ అర్బన్, మే 1: మహబూబ్‌నగర్ జిల్లాలోని చేనేత కార్మికులు చేనేత వృత్తిలో నైపుణ్యం కలిగిన వారు సంత్ కబీర్ అవార్డు, జాతీయ చేనేత అవార్డులకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా చేనేత జౌళి శాఖ అధికారి బాబు బుధవారం ప్రకటనలో తెలిపారు. న్యూ ఢిల్లీ వారు చేనేత అభివృద్ధి కార్యక్రమం కింద 2023వ సంవత్సరానికి ఆసక్తి గల చేనేత కార్మికులు వీవింగ్ అండ్ డిజైనింగ్ కేటగిరీ కింద www.handloom.nic.in అనే వెబ్ సైట్‌లో ఈనెల 20వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తును చేనేత సేవా కేంద్రం నాంపల్లి, హైదరాబాద్‌లో సమర్పించాలని, అనంతరం మహబూబ్‌నగర్ చేనేత కార్యాలయానికి సమాచారం ఇవ్వాలని కోరారు.

## సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ క్రీడా పోటీలకు పీయూ విద్యార్థులు

పాలమూరు, మే 1: మహబూబ్‌నగర్ పాలమూరు విశ్వవిద్యాలయ విద్యార్థులు బుధవారం ఆల్ ఇండియా సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ హ్యాండ్‌బాల్ పోటీలకు బయలుదేరారు. కేరళలోని మహాత్మాగాంధీ యూనివర్సిటీలో 2వ తేదీ నుంచి 6వ తేదీ వరకు జరిగే సౌత్‌జోన్ హ్యాండ్‌బాల్ పోటీల్లో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు పీయూ పరీక్షల నియంత్రణ అధికారి డా.రాజ్‌కుమార్ ట్రాక్ సూట్, టీం యూనిఫామ్స్ అందజేసి క్రీడల్లో విజయం సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోచ్ ఎండి.జియాద్దీన్, మేనేజర్ జె.ప్రదీప్‌కుమార్, మన్యం పాల్గొన్నారు.

## 'ఉపాధి'లో కూలీల సంఖ్య పెంచాలి

నవాబ్‌పేట, మే1: ఉపాధి హామీ పథకం పనుల్లో కూలీల సంఖ్య పెంచేలా ఉపాధి సిబ్బంది కృషి చేయాలని ఎంపీడీవో శ్రీనివాస్ కోరారు. మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం ఉపాధి సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

## బీఆర్ఎస్ మండల అధ్యక్షుడిగా సుభాష్

నారాయణపేట, మే 1: బీఆర్ఎస్ పార్టీ దామరగిద్ద మండల అధ్యక్షుడిగా గడిమున్కన్ పల్లి మాజీ సర్పంచ్ సుభాష్‌ను ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు రాజేందర్‌రెడ్డి నియమించారు. అలాగే నారాయణపేట మండల ప్రధాన కార్యదర్శిగా పేట మండలం జాజాపూర్‌కు చెందిన అలీ శేర్‌ను నియమించారు. వీరిని పలువురు నాయకులు ఘనంగా సన్మానించారు.

## రైతన్నలకు గన్నీబ్యాగుల కొరత

ధన్వాడ, మే 1: ధన్వాడ మండలంలో రైతన్నలకు గన్నీ బ్యాగుల కొరత ఏర్పడింది. రైతులు వరి ధాన్యం విక్రయించేందుకు ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం సింగిల్ విండో కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. అయినా ఎవరూ పట్టించుకోవడం లేదని అన్నదాతలు వాపోతున్నారు. తమకు గన్నీబ్యాగులు అందించి ఆదుకోవాలని మండలంలోని కొండపూర్, హన్మన్నపల్లి, చర్లపల్లి రైతులు కోరుతున్నారు.

## సెలవులను వృథా చేయొద్దు

నారాయణపేట టౌన్, మే 1: వేసవి సెలవులను వృథా చేయకుండా పట్టణంలోని బాలకేంద్రంలో నేర్పించే వివిధ అంశాలలో శిక్షణ పొందాలని బాలకేంద్రం సూపరింటెండెంట్ మహిపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం బాలకేంద్రంలో చిన్నారులకు నోట్‌బుక్కులు, మిఠాయిలు పంపిణీ చేశారు.

## బాల్య వివాహరహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

- నారాయణపేట కలెక్టర్ శ్రీహర్ష


ఒప్పందం చేసుకుంటున్న కలెక్టర్ శ్రీహర్ష అధికారులు

నారాయణపేట టౌన్, మే 1: పేటను బాల్య వివాహరహిత జిల్లాగా తీర్చిదిద్దాలని కలెక్టర్ శ్రీహర్ష అన్నారు. బుధవారం పట్టణంలోని కలెక్టర్ కార్యాలయంలో ఇండియా చైల్డ్ ప్రొటెక్షన్ ఫండ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో పేటను బాల్యవివాహ రహిత జిల్లాగా మార్చడానికి మెమోరండం ఆఫ్ అండర్‌స్టాండింగ్ చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కౌమారదశ బాలలను గుర్తించి బడి బయటి పిల్లలను బడిలో చేర్పించడం, గ్రామ స్థాయిలో బాలిక గ్రూపులను ఏర్పాటు చేసి శిక్షణ ఇవ్వడం ద్వారా వారిని బాల్య వివాహాలు, బాలకార్మికులుగా మారకుండా ఉండేలా చేయడం ఈ ఒప్పందం ముఖ్య ఉద్దేశమన్నారు. బాలల హక్కులు, బాలలకు సంబంధించిన అన్ని చట్టాలపై అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ధనుంజయ్ టింగల్, జిల్లా సంక్షేమ అధికారి నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిని గెలిపించండి


ఉంద్యాలలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న గీతారెడ్డి

జడ్చర్ల టౌన్, మే 1: పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని జెడ్పీవైస్ చైర్మన్ యాదయ్య కోరారు. జడ్చర్ల మండలంలోని కోడుగల్, మాచారం గ్రామాల్లో బుధవారం బీఆర్ఎస్ నాయకులతో కలసి ఆయన ఇంటింటి ప్రచారం చేశారు. మొదటగా కోడుగల్ రామాలయంలో పూజలు చేసి ప్రచారాన్ని ప్రారంభించారు. కోడ్గల్‌లో ఉపాధి హామీ కూలీలను కలిసి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. అలాగే మాచారంలో ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రఘుపతిరెడ్డి, నాయకులు గిరియాదవ్, ప్రణీల్‌చంద ర్, సుదర్శన్‌గౌడ్, ఇంతియాజ్, వీరేశ్, ఆంజనేయులు, వెంకటయ్య, రవీందర్‌రెడ్డి, రవి, శ్రీను, అశోక్, చందు పాల్గొన్నారు.

***మద్దతుగా ఉండాలి..***

రాజాపూర్, మే 1: బీఆర్ఎస్ పార్టీకే ప్రజలు మద్దతుగా ఉండాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీశైలంయాదవ్ అన్నారు. బుధవారం పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డికి మద్దతుగా రంగారెడ్డిగూడ, మల్లెపల్లి, నాన్‌చెరువు తండాలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నర్సింహులు, యూత్‌వింగ్ మండల అధ్యక్షుడు వెంకటేశ్, రమేశ్‌నాయక్, శ్రీనివాస్, యాదగిరి, విజయ్, అనిల్, రాఘవేందర్, నరేందర్‌రెడ్డి, వెంకటయ్య, మహేశ్, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

***ఇంటింటి ప్రచారం***

దేవరకద్ర రూరల్ (చిన్నచింతకుంట), మే 1 : పాలమూరు బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డికి మద్దతుగా ఆయన సతీమణి గీతారెడ్డి బుధవారం చిన్నచింతకుంట మండలం ఉంద్యాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అలాగే కౌకుంట్లలో మండల సమన్వయ కమిటీ సభ్యులు బీఆర్ఎస్ అభ్యర్థికి మద్దతుగా ఇంటింటి ప్రచారం చేశారు.

## కాంగ్రెస్‌వి దిగజారుడు రాజకీయాలు

- బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి డీకే అరుణ

మహబూబ్‌నగర్ అర్బన్, మే 1: ప్ర స్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నదని బీ జేపీ ఎంపీ అభ్యర్థి డీకే అరుణ ఆరోపించారు. బుధవారం మహబూబ్‌నగర్ బార్ అ సోసియేషన్ హాల్‌లో న్యాయవాదులు ఏ ర్పాటు చేసిన సమావేశానికి ఆమె హాజరై మాట్లాడారు. సీఎం రే వంత్‌రెడ్డి ఆయన బృందం తప్పుడు ప్ర చారం చేస్తున్నారని బీజేపీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు ఎత్తేస్తామని కేంద్ర మంత్రి అమిత్ షా మాటల ను ఫేక్ వీడియోలుగా సృష్టించడంలో ఆ పార్టీ తీవ్రమైన నేరానికి పాల్పడుతున్నదని మండిపడ్డారు. జిల్లా కోసం ఏం చేశానో మీకు తెలుసని, ఈసారి తనను గెలిపిస్తే న్యాయవాదుల స మస్యలు పరిష్కరిస్తాన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు అ నంత్‌రెడ్డి,రాజభాస్కర్ పాల్గొన్నారు.

## మతంపేరుతో బీజేపీ రాజకీయం

- దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

దేవరకద్ర రూరల్ (కౌకుంట్ల), మే 1 : మతాల పేరుతో బీజేపీ రాజకీయం చేస్తున్నదని, ప్రజలు సం క్షేమం కోసం పాటుపడే కాంగ్రెస్‌కు ఓటువేసి గెలిపించాలని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పాలమూరు పార్లమెం ట్ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డితో కలిసి కౌ కుంట్ల మండలంలోని పలు గ్రామాల్లో ఎ న్నికల ప్రచారం చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి చల్లాను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు.

## వ్యక్తిపై కేసు నమోదు

దేవరకద్ర రూరల్ (చిన్న చింతకుంట), మే 1 : చిన్న చింతకుంట మండల కేంద్రానికి చెందిన కిరాణ షాపు యజమాని ఎండీ బురాన్ అక్రమంగా బుధవారం మద్యాన్ని తరలిస్తున్నాడు. ఎస్సై శేఖర్ సిబ్బందితో తనిఖీలు నిర్వహించి 11 లీటర్ల మద్యం పట్టుకున్నారు. షాపు యజమానిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అనంతరం లాల్ కోట, పర్దీపూర్, చిన్నచింతకుంట, ఉంద్యాల గ్రామాల్లో సాయుధ దళాలతో కవాతు నిర్వహించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**

★ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899, 9640468899

NT-311840-All

**ప్రకటన**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified 4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line 50/- Only
For Advertisement Enquiry Please Contact...
9182777641
9182777654
9182777794